# శక్తిపీఠంలో సీఎం కుటుంబ సభ్యులు

గద్వాల టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ శక్తి పీఠం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీమణి గీత, కూతురు నైమిశా, అల్లు డు సత్యనారాయణ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అధికారులు, పూజారులు సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు మొదటగా బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయంలో గణపతి పూజ స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జోగులాంబ అమ్మవారి ఆలయంలో అమ్మవారి కి కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. దర్శనానంత రం ఆలయ పూజారులు వారికి ఆలయ విశిష్టత వివరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం ఇచ్చి అమ్మవారి పట్టు వస్త్రాలతో పాటు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ , మాజీ జెడ్పీటీసీ సరితా తిరుపతయ్య, గద్వాల్ సంస్థాన వారసుడు కృష్ణ రాంభూపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీవాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


అమ్మవారిని దర్శించుకుంటున్న ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



శ్రీశైలం డ్యాం నుంచి విడుదలవుతున్న వరద

# వరద ఉధృతి..

- మరోసారి కృష్ణమ్మ ఉగ్రరూపం
- జూరాలకు 5లక్షల క్యూసెక్కులు
- శ్రీశైలం 10గేట్లు 20అడుగులు ఎత్తి సాగర్‌కు విడుదల
- నేడు మరింత పెరిగే అవకాశం

4

# ఉపాధి కల్పనే లక్ష్యం


ఏటిసిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ విజయేంద్ర బోయి

- ఏటీసీలలో కార్పొరేట్ స్థాయి నైపుణ్య శిక్షణ
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- కలెక్టర్ విజయేంద్ర బోయితో కలిసి అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ వర్చువల్‌లో ప్రారంభం

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27 ప్రభాతవార్త: మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మన తెలంగాణాలోని విద్యార్థులకు అధునాతన సాంకేతిక శిక్షణ అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటిసి (ఎటిసి) సెంటర్‌లను ప్రారంభించుకున్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 65 (ఎటిసి) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. మహబూబ్ నగర్ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఎటిసి)ను మహబూబ్ నగర్ కలెక్టర్ విజయేంద్రబోయితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది స్కిల్స్ మ్యాన్ పవర్ అవసరముందని, అందుకు తగినంత స్కిల్స్ మ్యాన్ పవర్ ప్రపంచంలో అందుబాటులో లేదన్నారు. టాటా సంస్థ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లను ఏర్పాటు చేసుకున్నామని, ఈ సెంటర్ ద్వారా మన యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ తో అనుసంధానం చేసి ఎటిసిలో చదివిన ప్రతి ఒక్కరికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు సైతం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిలోగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఎటిసి సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఎటిసి సెంటర్‌లో శిక్షణ పొందిన ప్రతి ఒక్క విద్యార్థికి దేశ విదేశాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఎటిసి సెంటర్ లలో చేరి చదివే విద్యార్థులకు వచ్చే సంవత్సరం నుంచి 2000 రూపాయల స్టైఫండ్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన చెప్పారు. బిటెక్ లాంటి ఖర్చుతో కూడుకున్న కోర్సులు కాకుండా ఐటిఐ లాంటి కోర్సులలో చేరి నైపుణ్య శిక్షణ పొందితే టాటా కంపెనీ కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు ఎటిసి సెంటర్ దగ్గరకే వచ్చి కోర్సు పూర్తి చేయకముందే విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గంజి ఆంజనేయులు, రాషెద్ ఖాన్, ఖాజా పాషా, నాయకులు శ్రీనివాస్ యాదవ్, వరద రవి, కాటంరాజు, గోరం హరిష్, బి.శశి, ఎటిసి సెంటర్ ప్రిన్సిపాల్ శాంతయ్య, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు ఐదో శక్తిపీఠం జోగులాంబ ఆలయంలో అమ్మవారు భక్తులకు కాత్యాయనీ దేవీగా దర్శమిచ్చారు. ( అలంపూర్ , సెప్టెంబరు 27, ప్రభాతవార్త )

# నేడు కొండారెడ్డిపల్లికి మంత్రుల రాక

- నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ వెల్లడి

కల్వకుర్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: వంగూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.91.71 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 18రకాల అభివృద్ధి పనులు పూర్తికావడంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఆదివారం గ్రామంలో నిర్వహిస్తున్నారని, కార్యక్రమానికి మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డా.వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. తాగునీటిసరఫరా పథకాలు, రహదారి విస్తరణ మరమ్మత్తులు, డ్రైనేజీ, పాఠశాల భవనాలనిర్మాణం, ఆరోగ్యకేంద్రాల అభివృద్ధి, విద్యుత్‌సరఫరా, గృహనిర్మాణ, చిల్డ్రన్స్ పార్క్, వ్యాయామ శాల, అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు.

# పీసీబీ నివేదిక చూసి అన్నంత పని చేస్తా

- అరబిందోపై అధికారుల నివేదిక కోసం ఎదురు చూస్తా
- తగులబెట్టాలనే నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా..
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ
- కంపెనీని తనిఖీ చేసిన పీసీబీ బోర్డు


కంపెనీలో తనిఖీ నిర్వహిస్తున్న పీసీబీ బోర్డు సభ్యులు

జడ్చర్ల, సెప్టెంబరు 27, ప్రభాతవార్త : అరబిందో ఫార్మా కంపెనీలో కలుషిత జలాల విషయంగా తనిఖీలు చేసిన కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు ఇచ్చే నివేదిక కోసం ఎదురు చూస్తానని, వారి నివేదిక చూసిన తర్వాత అరబిందో వ్యవహారంపై ఏం చేయాలో నిర్ణయిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. అధికారుల తనిఖీల నేపథ్యంలో ఆదివారం అరబిందోను తగులబెట్టాలని తాను తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నానని చెప్పారు. పోలేపల్లి ఫార్మా సెజ్ లోని అరబిందో ఫార్మా కంపెనీలోని కలుషిత జలాలను సమీపంలోని ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి మళ్లిస్తుండటంతో ఆ చెరువులోని చేపలు చనిపోతున్నాయని, ఈ నీటి కారణంగా రైతుల పొలాల్లో పంటలు కూడా దెబ్బతింటున్నాయని గతంలో అధికారులతో పాటు అసెంబ్లీలోనూ ఫిర్యాదు చేసిన అనిరుధ్ రెడ్డి శుక్రవారం అరబిందో నుంచి కలుషిత జలాలను మళ్లీ చెరువులోకి మళ్లించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో పీసీబీ అధికారులకు శనివారం ఒక్క రోజు టైమ్ ఇస్తున్నానని, ఈ ఒక్క రోజులో వారు చర్యలు తీసుకోని పక్షంలో ఆదివారం ఉదయం 11 గంటలకు తాను నేరుగా అరబిందో వద్దకు వెళ్లి గతంలో ప్రకటించిన విధంగానే అరబిందోను – మిగతా4లో..

# బీసీ రిజర్వేషన్లు దేశ చరిత్రలోనే తలమానికం

- రిజర్వేషన్లను అడ్డుకుంటే బీజేపీ, బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు
- విలేకరుల సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త: దేశ చరిత్రలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం అభినందనీయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే కాక తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు పేద ప్రజల ఆశాజ్యోతి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సందర్భంగా కాశీ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర ద్వారా దేశంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అడుగు అడుగున ప్రజలతో మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో బీసీలకు రిజర్వేషన్ల అంశంపై కుశలంగా నిశితంగా పరిశీలించిన రాహుల్ గాంధీతోపాటు సోనియాగాంధీ కామారెడ్డి ఎన్నికల బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ లో భాగంగా చేస్తున్న ఇచ్చిన హామీ మేరకు మాటకు కట్టుబడి 42 రిజర్వేషన్ అమలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్‌కు పంపించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్ బిల్లును ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసినా కూడా టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీల నాయకులు మద్దతు తెలుపకుండా కుటీలకు కుతంత్రాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు కేసులు పెట్టి బీసీల రిజర్వేషన్ బిల్లును కోర్టు కేసులు వేసి అడ్డుకుంటే టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పడానికి బీసీ ప్రజలు చైతన్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జిల్లాల్లో వివిధ బిసి కుల సంఘాల నాయకులు ఐక్యమత్యంతో ఉండాలని కొంతమంది దుర్మార్గులు చేస్తున్న కుట్రలు కుతంత్రాలను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ పెబ్బేరు గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యుగేందర్ గౌడ్, పెబ్బేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాల వైపు

# మరో అడుగు

- రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీలు
- రూ.42 కోట్లతో కల్వకుర్తిలో ప్రారంభం
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:సాంకేతిక విద్య వైపు తెలంగాణ యువతను నడిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందన్నారు. శనివారం పట్టణంలోని ఐటిఐ ప్రాంగణంలో 42 కోట్ల రూపాయలతో నిర్మించిన అధునాతన సాంకేతిక విద్యా కేంద్రాన్ని ఆయన ఏటీసీ సెంటర్‌లో పలు విభాగాలను సందర్శించి కళాశాల ప్రిన్సిపల్ జయమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 65 అధునాతన ట్రైనింగ్ సెంటర్లు – మిగతా4లో..


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# కొండా మార్గం స్ఫూర్తిదాయకం

- ఎన్నో పదవులను తిరస్కరించిన మహనీయుడు
- ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ నగరంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై రాజకీయాలలోకి వచ్చిన బాపూజీ, రాష్ట్రం కొరకు తనమంత్రి పదవికి రాజీనామా చేశారని, ఎందరు ముఖ్యమంత్రులు వచ్చి మంత్రి పదవి ఇస్తామని చెప్పినా ఆయన సున్నితంగా తిరస్కరించారని ఆయన గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనే లక్ష్యంగా సమాజంలోని ప్రతి వర్గానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన చూపిన మార్గం, విలువలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అన్నారు.

బాపూజీ విగ్రహ వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్



# జెడ్పీ రిజర్వేషన్లు ఖరారు

- ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు
- ఉమ్మడి జిల్లాలో నాలుగు స్థానాలు మహిళలకే..




మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: స్థానిక ఎన్నికలపై పంచాయతీ రాజ్‌శాఖ దూకుడు ప్రదర్శిస్తున్నది. శనివారం రాష్ట్రంలో జడ్పీల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ జీవో జారీ చేసింది. కులగణన డేటా ఆధారంగా –మిగతా4లో..

**రిజర్వేషన్లు ఇలా..**

- **ఎస్టీ** : నిల్
- **ఎస్సీ**: జోగులాంబ గద్వాల
- **బీసీ** : మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి
- **జనరల్** : నారాయణపేట

# పర్యాటకాభివృద్ధికి ప్రాధాన్యం

- రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్
- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రెవెన్యూ అదనపు కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27 ప్రభాతవార్త: అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక దర్శనీయ స్థలాలు, పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని ,ప్రత్యేకించి నల్లమల అటవీ ప్రాంతం, జూరాల ప్రాజెక్టు, పిల్లలమర్రి, సోమశిల, కోయిల్‌సాగర్, సరళ సాగర్, జోగులాంబ శక్తిపీఠం, కురుమూర్తి, మన్యంకొండ వంటి అనేక ప్రసిద్ధ దేవాలయాలు, సందర్శించే స్థలాలు ఉన్నాయని తెలిపారు. అలాగే సంస్థానాధీశులు కట్టించిన అనే కోటలు జిల్లాలో ఉన్నాయని, ప్రకృతి రమణీయ స్థలాలు, వ్యూ పాయింట్స్ సైతం అనేక ఉన్నాయని తెలిపారు. జిల్లా పర్యాటకశాఖ అధికారి అధికారి పి.శ్రీనివాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి పి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27 న ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో పర్యాటక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ పర్యాటక సంస్థ 1980 లో ఏర్పాటు చేసినట్లు, అప్పటి నుండి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రం పిల్లల మర్రి లో ఇటీవల ప్రపంచ సుందరీమణులు సందర్శించారని, బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా పర్యాటక కేంద్రం పిల్లల మర్రిలో ఈ నెల 22 న బతుమ్మ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని కౌసర్ జహాన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ డి.ఎం. రవి నాయక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్, డిఆర్‌డిఏ అదనపు పి.డి.శారద, టిఎన్‌జిఓ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి పాల్గొన్నారు. బాల కేంద్రం విద్యార్థినిలు నిర్వహించిన ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. టి.ఎస్.ఎస్ కళాకారులు మహబూబ్నగర్ పర్యాటకం పాటలు పాడారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన వివిధ పాఠశాలలకు, కళాశాలలకు, సన్నిధి అనాథ శరణాలయం (రెడ్ క్రాస్)విద్యార్థులకు చెందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను, మెమెంటో లను ప్రదానం చేశారు.

## కౌకుంట్ల ఇప్రంపల్లి రహదారి దిగ్బంధం

**వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**దేవరకద్ర, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** రెండు మూడు రోజుల నుండి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కౌకుంట్ల ఇప్రంపల్లి గ్రామాల మధ్య గల వాగులో భారీ వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. రెండు గ్రామాల వాహనదారులు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ సమాచారం అందడంతో శనివారం కౌకుంట్ల మండలానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వాగును సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ సూచించిన క్రమంలో రెండు గ్రామాల వాసులందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసరమైతే తప్ప ఇండ్లలో నుంచి బయటకు రాకూడదని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల కాలనీవాసులు తగు జాగ్రత్తలు పాటిస్తూ, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు పురాతనమైన ఇండ్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం తాహసిల్దార్ సుందర్ రాజ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వరద పరిస్థితిని పరిశీలిస్తున్న అధికారులు

## మత్తు పదార్థాల రహిత జిల్లాగా

## మార్చేందుకు సమష్టి కృషి చేయాలి

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని తన ఛాంబర్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటెక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల సరఫరా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు,కళాశాలల వద్ద డ్రగ్స్‌ను విక్రయించకుండా పూర్తి నిఘా పెట్టాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు.ప్రత్యేకంగా రైల్వే స్టేషన్,బస్ స్టేషన్లలో గట్టి నిఘా పెట్టాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మత్తు పదార్థాలను ప్రజలు వినియోగించకుండా,యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, వ్యవసాయ అధికారి అశ్విని, సెక్టోరల్ ఆఫీసర్ ఎస్తేరు రాణి, ఎక్సైజ్ , పోలీస్ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

## ఎంపీటీసీ గ్రామపంచాయతీల రిజర్వేషన్లు ఖరారు

**వీపనగండ్ల సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎంపీటీసీ గ్రామపంచాయతీల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ శనివారం నాడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి లో తీసినట్లు అధికారులు తెలిపారు. అయితే వీపనగండ్ల మండల జడ్పిటిసి బీసీ జర్నల్ కాగా.ఎంపీపీ బీసీ మహిళ కావడం జరిగింది. అదేవిధంగా మండ లంలోని ఎనిమిది ఎంపీటీసీలకు రిజర్వే షన్లు ఖరారు చేయడం జరిగింది. అం దులో పుల్కర్ జర్ల బీసీ గోవర్ధనగిరి బిసి వీపనగండ్ల ఎస్సీ జర్నల్ కల్వరాళ్ల, బిసి మహిళ వల్లభాపురం, జనరల్ మహిళ తూముకుంట, జర్నల్ బొల్లారం ఎస్టి,సంగినేనిపల్లె,జర్నల్ కావడం జరిగింది.దీనితో పాటు మండలంలో 14 గ్రామపంచాయతీలు ఉండగా అందులో పుల్గర్ జర్ల, బీసీ జర్నల్, గోవర్ధనగిరి ,బిసి జర్నల్ వీపనగండ్ల ,ఎస్సీ జర్నల్ కల్వరాళ్ల .ఎస్సీ మహిళ వల్లభాపురం,బీసీ మహిళ తూముకుంట ,ఓసి జర్నల్ బొల్లారం .జర్నల్ ఓసి సంగినేనిపల్లి, జర్నల్ మహిళా గోపాల్ దీన్నే ,బిసి మహిళ కొర్లకుంట ,జర్నల్ మహిళా వల్లభాపురం తండా, ఎస్టీ మహిళ ,రంగవరం ,బీసీ జర్నల్ సంపత్ రావు పల్లి ,ఓసి జర్నల్ నాగర్లబండ తండా, ఎస్టీ జనరల్‌గా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు.

## విద్యుత్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : ఏఈ

**ఉప్పునుంతల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** మండలంలోని ప్రజలు, విద్యుత్తు వినియోగదారులు విద్యుత్ పట్ల జాగ్రత్తలు పాటించాలని ఉప్పునుంతల విద్యుత్ ఏఈ కొండల్ పలు సూచనలు, సలహాలు అందించారు. వర్షాలకు విద్యుత్ స్తంభాలకు ఎవరు తాకకూడదని, స్టే వైర్లను ఎవరు ముట్టు కోకూడదని సూచించారు. గ్రామాలలో వర్షాలకు విద్యుత్ వైర్లు పడిన వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించి సహకరించాలని, ఇండ్లలో తడిచేతులతో స్విచ్‌లను వేయడం కానీ, మొబైల్లో ఛార్జింగ్‌లో పెట్టి మాట్లాడకూడదని ఆయన వివరించారు. అదేవిధంగా ఇండ్లలో బట్టలు ఆరబెట్టడానికి రేకులకు బైండింగ్ వైర్ కాకుండా తాళ్ళను వాడుకోవాలనీ, ఇందల్లో వాడుకునే వైరు నాణ్యమైన వైరును వాడడం వల్ల ఎలాంటి ప్రమాదం ఉండాలని ఏ ఈ సూచించారు. వర్షాలకు షాక్ సర్క్యూట్ వచ్చే ప్రమాదం ఉన్నందున ఇనుప రేకులకు, రాడ్లకు ఎవరు కూడా బైండింగ్ వైరు కట్టకుండా జాగ్రత్తలు పాటించాలని ఎఇ కొండలు హెచ్చరించారు. అదేవిధంగా వ్యవసాయ సర్వీసులకు సంబంధించిన బిల్లులు విద్యుత్ సిబ్బందికి సహకరించి ఎప్పటికప్పుడు చెల్లించాలని ఆయన కోరారు.

## స్థానిక సంస్థ రిజర్వేషన్లతో

## కంగుతిన్న రాజకీయ నాయకులు

**వీపనగండ్ల సెప్టెంబర్ 27, ప్రభాతవార్త;**మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు 8 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు. కావడంతో వివిధ పదవులను ఆశించిన రాజకీయ నాయకులు కంగుతిన్నారని చెప్పవచ్చు ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఎన్నో రోజుల నుండి జడ్పిటిసి ఎంపీపీ స్థానాలు తమకంటూ తమకు అని కొట్లాటలు పడ్డటువంటి మండల స్థాయి ప్రధాన రాజకీయ నాయకులకు రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఇబ్బందులకు నిరాశకు గురై నట్లు సమాచారం మండల ప్రధాన నాయకులు ఎవరైతే ఉన్నారో వారు ఎంపీపీ జడ్పీ స్థానానికి ఆశించి అదే ఆలోచనతో మంత్రి జూపల్లి కృష్ణారావు తో చర్చలు జరుపుతూన్నారు. అయితే అవి జడ్పిటిసి బీసీ జర్నలు కాగా ఎంపీపీ బీసీ మహిళ కావడంతో చాలామంది నిరాశతో వెన్ను తిరుగుతున్నారు. అయితే ఈ ఎన్నికల రిజర్వేషన్లు వాటితోనే కాకుండా గ్రామ ఎంపీటీసీ సర్పంచులు కూడా ఆశించిన విధంగా రిజర్వేషన్లు రాకపోవడంతో అందరిలో ఓసి బిసి క్యాటగిరికి సంబంధించినటువంటి వారిలో నిరుత్సాలు ఏర్పడ్డాయని చెప్పవచ్చు అందులో భాగంగానే రాబోవు ఎన్నికల్లో కొంత డబ్బు బలం తగ్గే అవకాశం రిజర్వేషన్లతో ఉంది అని చెప్పవచ్చు అయితే జర్నల్ కేటగిరీలో బీసీ కేటగిరీలో కొంత అధికార పార్టీలో ఎక్కువగా నేను నిలబడాలి అంటే నేను నిలబడాలి అని అధికార పార్టీకి కొంత తలనొప్పిగా ఏర్పడే అవకాశం ఉంది. అయితే ప్రతిపక్షంలో కూడా పెద్దగా పోటీపడి వ్యక్తులు లేకపోవడం విశేషం.

## కలెక్టర్ కార్యాలయ ఆవరణలో

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆ చార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. కొండా లక్ష్ మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృ ద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా వాంకిడి గ్రామం లో జన్మించాడని, స్వాతంత్రోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని తెలిపారు. రాజకీయరంగంలో వివిధ పదవులలో ప్రజా శ్రేయస్సుకు ఎనలేని సేవలు అందించారని, తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలివేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఆర్ డి ఓ అలివేలు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, వివిధ శాఖల జిల్లా అధికారులు, బీసీ సంఘం నాయకులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ చిత్రపటానికి నివాళ్ళు అర్పిస్తున్న కలెక్టర్

# యువత భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి : కలెక్టర్

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** యువతను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌లో శిక్షణ పొంది,ఆధునిక నైపుణ్యాలను అభ్యసించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శనివారం గద్వాల్ పట్టణంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో వివిధ కోర్సులు ఏ.టి.సి లో విద్యార్థులకు నేర్పిస్తున్నామని అన్నారు.మన జిల్లాలో ఏ.టి.సి లో 172 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం ఈ సెంటర్ ఏర్పాటు కోసం రూ.45 కోట్లు ఖర్చు చేసిందని, ప్రతి విద్యార్థికి 2,000 స్టైపెండ్ అందించనున్నట్లు తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు విద్యార్థులకు ఆధునిక సదుపాయాలు,ప్రపంచ స్థాయి ల్యాబ్‌లు, ఇండస్ట్రీ 4.0 మెషినరీతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మిషన్ లెర్నింగ్, రోబోటిక్స్,కంప్యూటర్ ఆధారిత డిజైన్ వంటి నైపుణ్యాలను, నిపుణుల పర్యవేక్షణలో రియల్ టైం శిక్షణతో అందిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో నూటనలభై కోట్ల జనాభాలో యువత ప్రధాన శక్తిగా ఉండగా, ఈ సమకాలీన ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరడానికి నైపుణ్యాలు అత్యంత కీలకమని తెలిపారు. జపాన్,సౌత్ ఆఫ్రికా, జర్మనీ వంటి దేశాల్లో జనాభా తక్కువగా ఉండటంతో, మంచి నైపుణ్యాలను అభ్యసించిన యువత ఆ దేశాల్లో వెళ్ళి అన్ని రంగాల్లో విజయం సాధించగలరని తెలిపారు. మంచి నైపుణ్యాలను అభ్యసిస్తే, దేశంలోనే కాక,జపాన్, సౌత్ కొరియా,జర్మనీ వంటి ఇతర దేశాల్లోనూ అన్ని రంగాల్లో సులభంగా ఉద్యోగ అవకాశాలను పొందగలరని తెలిపారు. హైదరాబాద్ మల్లేపల్లి ఐటీఐ వేదికగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటిసి) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్వహించగా,జిల్లా కలెక్టర్ ఆ కార్యక్రమాన్ని అందరితో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ లేబర్ కమిషనర్ మహేష్ కుమార్,జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



ఏ టి సి సెంటర్ ను ప్రారంభిస్తున్న కలెక్టర్ సంతోష్



ప్రారంభోత్సవానికి హాజరైన విద్యార్థులు

# పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

**నిలిచిన రాకపోకలు నీటి ప్రవాహాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్**

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** వాయుగుండం ద్రోని ప్రభావంతో కురుస్తున్న అకాల వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలోని ఊక చెట్టు వాగు, మన్నే వాగులు నిండుకుండలా ప్రవహిస్తున్నాయి. కోయిల్ సాగర్ గేట్లు ఎత్తడంతో వరద నీరు భారీగా ఊక చెట్టు వాగులోకి రావడంతో అల్లిపూర్ సమీపంలోని వంతెన పైన నీటి ప్రభావం ప్రవహించడంతో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. నీటి ప్రవాహాన్ని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు అధికారులు వంతెనల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి ప్రవాహ ఉధృతి పెరగడంతో తహసిల్దార్ ఎల్లన్నను అడిగి తెలుసుకున్నారు. వంతెన వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వడ్డేమాన్, దమగ్నాపూర్ మధ్య ప్రవహించే మన్నెవాగు వంతెన పైనుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలపై అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రమాదమని తెలిసినా వాహనదారులు వంతెనపై వరదనీటిని దాటేందుకు ప్రయత్నిస్తున్నారు. అక్కడ స్థానిక ఎస్సై ఓబుల్ రెడ్డి ఎవరు కూడా వంతెన దాటరాదని వాహనదారులు, ప్రజలకు సూచించారు. అక్కడ పరిస్థితిని ఆయన పర్యవేక్షి ంచారు. నెల్లికొండి, సీతారాంపేట గ్రామాల మధ్యలో లవల్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు పడ్డారు. అకాల వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉదృతంగా ప్రవహిస్తు న్నాయి. మండల ప్రజలు వాగుల వద్ద వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తుందని ప్రజలు వరద నీటిని దాటేందుకు ప్రయత్నించ రాదని అధికారులు సూచిస్తున్నారు.



ప్రమాదమని తెలిసినా వరద నీటిని దాటేందుకు ప్రయత్నిస్తున్న ఆటో



అల్లిపురం వంతెన వరద నీటిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

# గ్రామాల్లో ప్రారంభమైన ఎన్నికల సందడి

**రిజర్వేషన్లపై ఆశావహులకు నెలకొన్న ఉత్కంఠ**

**ఉప్పునుంతల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** మండలంలోని గ్రామాల్లో ఎన్నికల వాతావరణం ముమ్మరంగా కొనసాగుతోంది. పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందే అభ్యర్థులు ,ప్రజల మధ్య విస్తృతంగా చర్చలు ప్రారంభమయ్యాయి. రిజర్వేషన్లు అ నాధికారికంగా తెలిసినప్పటికీ, గ్రామాలలో రిజర్వేషన్లు ప్రకటించాలని ప్రచారాలు కొనసాగుతున్నాయి. ఎన్నికల్లో అవకాశం వస్తే రంగ ప్రవేశం చేయాలని ఆశావాహులలో ఉత్కంఠ నెలకొంది. మండలంలో 27 గ్రామ పంచాయతీలకు బీసీల రిజర్వేషన్ ప్రకారంగా 10 కేటాయించగా, ఎంపీపీ స్థానాలను 4 బీసీ స్థానాలకు కేటాయించినట్లు నాయకుల అనుచరులు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో సాధారణ ఎన్నికల తర్వాత గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు మొట్టమొదటిసారి కావడంతో గ్రామాలలో ఎప్పుడు రిజర్వేషన్లు ప్రకటిస్తారు, ఎప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారు అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.రాష్ట్రప్రభుత్వం, ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఇటీవల అధికారులు నిర్వహించిన ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రతినిధులు నిలబడాలని ఆశపడుతున్న స్థానిక నాయకుల్లో ఉత్సాహం తోపాటు ఆందోళన ఏర్పడినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.రాబోయే స్థానికసంస్థల రిజర్వేషన్ల జాబితా ఏ గ్రామ పంచాయతీ ఏ వర్గానికి రిజర్వ్ అవుతుందో అన్న విషయంపై స్పష్టత రాకపోవడంతో ఆశావహుల గుండెల్లో ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా మహిళలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయింపులు ఎలా ఉంటాయన్న అంచనాలు గ్రామ రాజకీయాల్లో ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. గ్రామ సరిహద్దులు దాటి ప్రతి చోటా ఏ సీటు రిజర్వ్ అవుతుందోననే ప్రశ్నే గ్రామాలలో వినిపిస్తోంది. కొందరు స్థానిక ప్రజాప్రతినిధుల అనుచరులు ఇప్పటికే బరిలో నిలవాలని నిర్ణయించుకుని ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెంచుకుంటున్నారు. మరికొందరు రిజర్వేషన్లు తుది జాబితా వచ్చే వరకు నిశ్శబ్దంగా ఎదురు చూస్తున్నారు. ఎన్నికల వేడి పెరుగుతున్న కొద్దీ గ్రామాల్లో రాజకీయ కూటములు, వ్యూహరచనలు ఊపందుకుంటున్నాయి. అనుకూల వర్గాల మద్దతు కోసం ప్రభావశీల కుటుంబాలను ఆశ్రయిస్తున్న అభ్యర్థులు, బలమైన ఓటు బ్యాంకులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే రిజర్వేషన్ల తుది జాబితా వెలువడనుండటంతో, గ్రామాల్లోని రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారే అవకాశం అధికంగా ఉంటుందని చెప్పవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావావులకు ఉత్సాహం, ప్రజలలో ఆసక్తి మరింత ఉధృత మవుతుండటంతో ఎన్నికల సందడి గ్రామాలలో ఏర్పడింది.

## అక్రమ కేసులకు భయపడేది లేదు : నాగురావు నామాజీ

**ఆత్మకూర్ సెప్టెంబర్ 27, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం బిజెపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించడం మానుకోవాలని బిజెపి నాయకులకు అక్రమ కేసులు కొత్త కాదని కేశకు భయపడే ప్రసక్తి లేదని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సంఘం ఉపాధ్యక్షులు నాగూరావు నామాజీ అన్నారు. ఈనెల నాలుగవ తేదీన ఆత్మకూరులో జరిగిన వినాయక నిమజ్జనం కార్యక్రమానికి సంబంధించి పోలీసులు అనవసరంగా బిజెపి కార్యకర్తలపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. పట్టణంలోని గాంధీ చౌరస్తాలో నాలుగవ తేదీన జరిగిన రాస్తారోకోకు సంబంధించి అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో పాల్గొన్న ప్రతి కేవలం బిజెపి నాయకుల పైనే అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తుండడం ఇకనైనా మానుకోవాలని లేనిపక్షంలో తగిన విధంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. అనంతరం ఆత్మకూరులోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మరల్చే విధంగా కార్యక్రమాలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.గత శాసనసభ ఎన్నికల సమయంలో అమలుకాని హామీలను గుర్తించి ప్రజలను కాంగ్రెస్ పార్టీ నయవంచనకు గురిచేసిందని రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో నారాయణపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి,అమరచింత,ఆత్మకూరు మండలాలకు చెందిన బిజెపి నాయకులు అశోక్, భూపాల్ యాదవ్ ,మంగ లావణ్య, ఎద్దుల రాజు, ఎల్లన్న, మండల సూరి సద్దల వెంకట రాములు, బోరెల్లి రాము తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి క్రమశిక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

## ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన

## అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా బృందం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా నుంచి డాక్టర్ సుబోద్, శ్రీమతి రామలక్ష్మిలు 10 మందితో కూడిన బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో ఆస్పత్రిలోని అన్ని విభాగాలును పరిశీలించి వారికి అందుతున్న సేవలను, రికార్డులను పరిశీలించారు. వారు ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం సేవలు అందుతున్నాయా లేవా ఇంకా ఏమైనా అంతరాయం ఉన్నాయా ఒకవేళ ఉంటే వాటిని ఏ విధంగా పూర్తి చేయవచ్చు అన్న విషయాలను చెక్ లిస్టులో రాసుకున్నారు. 108 మరియు 102 అంబులెన్స్లను క్షుణ్ణంగా పరిశీలించి అన్ని పరికరాలు ఉన్నాయా అత్యవసర కేసులను గత మూడు నెలలుగా ఎన్ని షిఫ్ట్ ఎక్కడెక్కడికి చేశారని వారిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అన్ని విభాగాలలో రోగులకు సేవలు, సూచనలు, సలహాలకు సంబంధించిన బోర్డులు చాలా బాగున్నాయని ప్రశంసించారు. సిబ్బంది కొరత ఏమైనా ఉంటే మేము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వారి వెంట వైద్యులు యశోద, శివ, పాండురంగ, స్వప్న, శిరీష, షకీల్, నర్సింగ్ సూపర్డెంట్ శిరోమణి, ఫార్మసిస్ట్ మైకేల్ మనోహర్, మరియు సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ సునీత, జాయ్ మెర్సి, బాలమణి, అనిత మరియు పారామెడికల్ సిబ్బంది రహీమ్, రఘు, శ్రీకాంత్, వెంకటస్వామి,రాహుల్ ,శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.




ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా బృందం

ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు

## గడువు పొడగింపు

**డాబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య**

**జడ్చర్ల ,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రథమ, ద్వితీయ, తృతియ ప్రవేశాలకు గడువు అక్టోబర్ 10వ తేదీ వరకు పొడగించుచున్నట్లు అట్టి అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కళాశాల ప్రన్సిపాల్ డాక్టర్ సుకన్య, డాక్టర్ సదాశివయ్య తెలిపారు.



డాక్టర్ సుకన్య

## కంసానిపల్లి జిపిఓగా ఉమాదేవి

**ఉప్పునుంతల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** మండలంలోని కాంసాని పల్లి గ్రామపంచాయతీ అధికారి ఉమాదేవిగా బాధ్యతలు స్వీకరించారు. శనివారం గ్రామ పంచాయతీ అధికారి (జిపిఓ) ఉమాదేవిని గ్రామపంచాయతీ ప్రాంగణంలో గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జిపిఓ ను సన్మానించిన వారిలో మాజీ సర్పంచ్ సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి సురేష్, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ కట్ట శేఖర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మాచర్ల సాయిబాబు, అఖిలభారత యాదవ సంఘం నాయకులు కొట్టే శ్రీనివాస్ యాదవ్, భైయ నరేష్ , కొట్టె తిరుపతయ్య, వెల్టూరు రామకృష్ణ, మాచర్ల చందు, మైబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంగీత విభావరిని జయప్రదం చేయండి

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సరాఫ్ బజార్ బసవేశ్వర దేవాలయ ప్రాంగణం లో ప్రతిష్టించిన దుర్గామాత మండపం దగ్గర ఆదివారం సాయంత్రం 7 గం.లకు ఎస్పి బాలసుబ్రహ్మణ్యం ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే భక్తి నృత్య సంగీత విభారీని విజవంతం చేయాలని, ఎస్పి బాలు ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వసంత్ కుమార్ కోరారు.

## ఆలయాలను దర్శించుకున్న

## మహబూబ్‌గర్ కలెక్టర్ విజయేంద్రబోయి



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**అలంపూర్,సెప్టెంబర్27 ప్రభాతవార్త :** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీజోగులాంబ దేవి బాలబ్రమేశ్వర స్వామి ఆలయాలను మహబూబ్‌గర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ జీవో దీప్తి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. వీరికి ఆలయ యువ దీప్తి శాలువతో సత్కరించారు. అనంతరం ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** పోషణ మాసంలో భాగంగా ఐసిడిఎస్ బల్మూర్ ప్రాజెక్ట్ పరిధిలోని మండల కేంద్రమైన ఉప్పునుంతలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. పోషణ మాసంలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి, సూపర్వైజర్లు బిపాషాల ఆధ్వర్యంలో రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఆటలాడి అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ బల్మూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ దమయంతి, సూపర్‌వైజర్లు బిపాషా, అంగన్‌వాడి కార్యకర్తలు అప్పోజు పద్మావతి, కొత్త శ్రీలత, పద్మ, సుజనమ్మ, నిరంజనమ్మ, సరస్వతి, మంజుల, స్వప్న, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి పంట పొలాలు



నీట మునిగిన పంటలు

**శ్రీరంగాపూర్,సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**శ్రీరంగాపూర్ మండల పరిధిలోని సేరుపల్లి శివారులోని ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు, ఎగువన ఉన్న శ్రీరంగాపూర్ రంగనాయక సముద్రం చెరువు శుక్రవారం రోజు గేటుతెరవడంతో వరి పంట నీట మునిగింది. తహసిల్దార్ రాజు మాట్లాడుతూ వరి పంటల పొలాలపై వరద నీరు పారుతుండడంతో నష్ట నివారణ అంచనా వేయలేమని ఆయన తెలిపారు. అదేవిధంగా పంట నీట మునిగిన షేర్‌పల్లి, జానంపేట, వెంకటాపూర్ రైతులు మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని ఆయన తెలిపారు .


108 మంది మహిళలచే ఏర్పాటు చేసిన మణిద్వీప వర్ణన పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

## వైభవోపేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

◆ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం

◆ అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**కల్వకుర్తి, సెప్టెంబర్27 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాల యంలో గత 6రోజులుగా అంగరంగ వైభవంగా 37వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగు తున్నాయి. శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళ సంఘం ఆధ్వర్యంలో 108 మంది మహిళలచే ఏర్పాటు చేసిన మణిద్వీప వర్ణన పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్‌లు శనివారం వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాల సంద ర్భంగా శ్రీలలితా త్రిపుర సుందరీ అలంకరణలో ఉన్న అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందగా ఎమ్మెల్యేకు దేవాలయ చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె రవి, కమిటీ సభ్యులు, సంఘం నాయకులు పూర్ణ కుంభం,సన్నాయి మేళంతో స్వాగతంపలికారు. దేవాలయంలో ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం అభినందనీయమని ఈ ఉత్సవాలు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను, బాలాజీ సింగ్, బృంగి ఆనంద్ కుమార్, కాయితీ విజయ్ కుమార్‌రెడ్డిలతో పాటు పలువురిని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు,ఉత్సవ కమిటీ అధ్యక్షుడుగందెరవి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం భోజన ప్రసాదాలు అందించారు. ఆదే విధంగా భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కే గోవర్దన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్యవైశ్య అను బంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దేవాలయ ఫౌండర్ ట్రస్టీ, కమిటీ సభ్యులు


అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బుధ వార్‌పేట ఆంజనేయ స్వామి దేవాల యంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా శని వారం 6వరోజు లలితా త్రిపుర సుంద రీ దేవి అవతారంలో అమ్మవారు భకులకు దర్శనమిచ్చారు పూరి వజ్రలింగం, భాగ్యలక్ష్మి, పూరి అనిల్‌లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి కుంకు మార్చన చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చురామకృష్ణ ఆధ్వర్యంలోమండల ఆర్యవైశ్య సంఘంఅధ్యక్షులు ఉప్పు అంజనే యులు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు బికుమాండ్ల శ్రీనివాస్‌లు పూజలు నిర్వహించిన దంపతులను శాలువాలు కప్పిసన్మానించారు. ఆర్యవైశ్య సంఘంనాయకులు పూరిరమేష్, జూలూరు కుమార స్వామి,జూలూరి బాలస్వామి,ఆలంపల్లి కృష్ణ, తోపాటు పలువురు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

**పెబ్బేర్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** శ్రీ భవాని సేన యూత్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణ సందర్భంగా శనివారం రోజు అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమం అనంతరం పల్లకి సేవా కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళల బొడ్డెమ్మ, పలకల భజనలతో కార్యక్రమంలో భవాని సేన యూత్ సభ్యులు మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

**ఉప్పునుంతల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** శ్రీదేవి శరన్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6 వ రోజైన శనివారం లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తిశ్రద్ధలతో నిర్దిష్టమైన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ కేదారేశ్వర ఆలయం, కోట బురుజు వద్ద, బీసీకాలనీ, మర్రిపల్లి మార్గంలో ప్రతిష్టించిన మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కంసానిపల్లి, వెల్టూర్, పెనిమిళ్ళ,లక్ష్మాపూర్, మామిళ్ళపల్లి, తాడురు,కొరటికల్లు తదితరగ్రామాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారు పూజలు నిర్వహించారు. ఉప్పునుంతల కేదారేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## భూత్పూర్ ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు బీసీలకే..?

- స్థానిక ఎన్నికల రిజరేషన్లు ఖరారు
- భూత్పూర్ మండలంలో 174 వార్డులు ఎస్సీ-31,ఎస్టీ-27,బీసీ-65,జనరల్-51

**భూత్పూర్, సెప్టెంబర్27,ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఎట్టకేలకు ఖరారయ్యాయి. భూత్పూర్ ఎంపిపి స్థానం, జెడ్పీటీసీ స్థానాలు బీసీలకే కేటాయించినట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ బీసీ కుల గణన చేపట్టిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను ఆమోదింపజేసుకుని రిజర్వేషన్లను ఖరారు చేయడంతో రిజర్వేషన్లపై సోషల్ మీడియాలో ఈ అంశం చక్కర్లు కొడుతోంది. భూత్పూర్ మండలంలోని పది ఎంపీటీసీలకు 19జీపీలకు, ఒక జెడ్పీటీసీ పదవుల కోసం ఎన్నికలు జరుగనున్నాయి. అయితే తొలుత పార్టీపరంగా పార్టీ గుర్తులపై నిర్వహించే ఎంపీటీసీ,జెడ్పీటీసీ పదవులకు ఎన్నికలు నిర్వహించ వచ్చని పలువురు భావిస్తున్నారు. జీపీ సర్పంచుల మాటటుంచి ఎంపిటీసీల రిజర్వేషన్లను పరిశీలిస్తే తాటిపర్తి-జనరల్, తాటికొండ-1బీసీ జనరల్, తాటికొండ-2 జనరల్ (మహిళ), అన్నాసాగర్-బీసీ మహిళ, పోతులమడుగు-ఎస్సీ జనరల్, పాత మొల్గర-జనరల్, కొత్తమొల్గర-ఎస్టీ మహిళ, మద్దిగట్ల-ఎస్సీ మహిళ, వెల్కిచర్ల- బీసీమహిళ, కరివెన-జనరల్ (మహిళ)లకు రిజర్వేషన్లు ఖరారైనట్లు విశ్వసనీయ సమాచారం. ఇక భూత్పూర్ జెడ్పీటీసీ బీసీ (జనరల్), ఎంపిపి బీసీ మహిళకు కేటాయించినట్లు తెలుస్తోంది. ఇక వార్డుల విషయానికొస్తే భూత్పూర్ మండలంలో మొత్తం 174వార్డులుండగా, వీటిలో ఎస్సీ కేటగిరికి31కాగా, వీటిలో 12మహిళలు, 19 జనరల్‌కు కేటాయించారు. ఎస్టీ కేటగిరికి 27కాగా, వీటిలో 13మహిళలు, 14 జనరల్‌కు కేటాయించారు. బీసీలకు మొత్తం 65కాగా, వీటిలో 28మహిళలు, 37జనరల్ అభ్యర్థులకు కేటాయించారు. అన్‌రిజర్వుడ్ జనరల్ స్థానాలను పరిశీలిస్తే మొత్తం 51స్థానాలు జనరల్ అభ్యర్థులకు కేటాయించగా, వీటిలో 21మహిళలు, 30జనరల్‌కు కేటాయించినట్లు తెలుస్తోంది. ఒకే గ్రామం తాటికొండలో ఎంపీటీసీ పదవులలో ఒకటి బీసీ జనరల్‌కు కాగా, మరొక స్థానం రిజర్వేషన్‌లో జనరల్ మహిళకు రావడం విశేషం. భూత్పూర్ మండలంలో ఇటు ఎంపిపి స్థానం బీసీ మహిళకు కేటాయించడంవల్ల రిజర్వేషన్లలో మహిళలకు కేటాయించిన వెల్కిచర్ల, అన్నాసాగర్ లపై కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ పార్టీల దృష్టి ప్రధానంగా ఈ రెండు గ్రామాలపై ఉంటుందని పలువురు భావిస్తున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ స్థానం కూడా బీసీలకే దక్కడంతో ఆయా పార్టీలలోని బీసీలు ఈ పదవుల కోసం పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## నారాయణపేట జిల్లా జడ్పీ చైర్మన్ ఓసి

**నారాయణ పేట, సెప్టెంబరు27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా జెడ్పిటిసి, ఎంపీపీ రిజర్వేషన్లు అమలు జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్లు క్రింది విధంగా అమలులోకి వచ్చాయి. జెడ్పిటిసి రిజర్వేషన్లు 1. మద్దూరు - ఎస్టి 2. ఎస్సీ మహిళా3. ఉట్కూరు - ఎస్సీ4. దామరగిద్ద - బీసీ 5. మాగనూరు - బీసీ మహిళ 6. నర్వ - బీసీ మహిళ 7. నారాయణపేట - బీసీ 8. మరికెల్ - బీసీ 9. గుండుమాల్ -బీసీ మహిళ 10. కృష్ణ - జనరల్ 11. మక్తల్ - జనరల్ 12. కొత్తపల్లి - జనరల్ 13. ధన్వాడ - జనరల్ ఎంపీపీ రిజర్వేషన్లు 1. మద్దూరు - ఎస్టి 2. కోస్గి - ఎస్సీ మహిళా 3. ఉట్కూరు - ఎస్సీ4. దామరగిద్ద - బీసీ 5. నర్వ - బీసీ మహిళ 6. మాగనూరు - బీసీ 7. నారాయణపేట - బీసీ మహిళ 8. మరికల్ - బీసీ 9. కృష్ణ - జనరల్ 10. మక్తల్ - జనరల్ మహిళ 11. గుండుమాల్ జనరల్ మహి 12. కొత్తపల్లి - జనరల్ 13. ధన్వాడ - జనరల్.

# యువతకు చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలి

●వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** ప్రస్తుత ఆధునిక యుగంలో చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉంటేనే యువత కు ఉద్యోగాలు లభిస్తాయని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మల్లేపల్లి హైదరాబాద్ ఐటిఐ కళాశాల ప్రాంగణం నుండి నాలుగు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లతోపాటు రాష్ట్రంలోని 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వనపర్తి లోని నాగవరం శివారులో ఐటిఐ కళాశాల ప్రక్కన రూపాయలు 6.76 కోట్ల వ్యయంతో కొత్తగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సైతం ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన ఎటిసి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు తూడి మెగారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని దానితో పాటుగా సాంకేతికపరంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నారనిఅందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో టాటా సంస్థ వారితో సమన్వయం చేసుకొని సంవత్సర కాల వ్యవధిలోనే మల్లెపల్లిలో 4, రాష్ట్ర వ్యాప్తంగా 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభోత్సవం చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కేవలం థియరీ కొంత ప్రాక్టికల్ చదువులతో డిగ్రీలు పూర్తి చేస్తే ఉద్యోగాలు రావడంలేదని అందుకే టాటా సంస్థ వారితో ఒప్పందం చేసుకొని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాపకులు,విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎటిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో జి చిన్నారెడ్డి, తూడి మేఘారెడ్డి, కలెక్టర్

### కొండా లక్ష్మణ్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్**

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం తెలంగాణలోని ప్రతిపౌరుడు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను శనివారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు పోరాటం చేసిన మహనీయులను తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ, వారు చూపిన అడుగుజాడల్లో నడుస్తుంది అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధన కొరకు రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని ఇందులో ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమకారుడు అనే పదానికి నిలువెత్తు నిర్వచనం ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు పలు ప్రజా పోరాటాల్లో పాల్గొన్న ధీర చరిత్ర కొండా లక్ష్మణ్ బాపూజీది అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రజాప్రతినిధులు రాజేంద్రప్రసాద్, బీసి సంక్షేమ శాఖాధికారి ముజాహిద్దీన్, జిల్లా అధికారులు,పద్మశాలి సంఘం నాయకులు, సామాజికవేత్త రాజారాం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.


కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్

# స్వచ్ఛమైన జర్నలిజానికి నాంది పలకండి

●వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ●టియుడబ్ల్యూజే (ఐజేయు) నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం

**వనపర్తి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** స్వచ్ఛమైన జర్నలిజానికి నాంది పలకాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) వనపర్తి జిల్లా నూతన అధ్యక్షుడు డి. మాధవరావు ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిజాయితీ నిబద్ధతతో వార్తలను సేకరించాలని ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛమైన జర్నలిజానికి నాంది పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా కోశాధికారి ద్వారాపోగు మన్యం జిల్లా ఉపాధ్యక్షులు నా కొండ యాదవ్, కమల్ రెహ్మాన్, సహాయ కార్యదర్శి చిన్న రాజు, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, బాలరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చీర్లఆంజనేయులు సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రాజ్, కోశాధికారి అరుణ్, సంయుక్త కార్యదర్శి ఈశ్వర్ సాగర్, ప్రచార కార్యదర్శి ముంత రవి, అలీమ్, ఫారుక్ పటేల్, ముక్తార్, విష్ణు, చంద్రమౌళి, మన్యం, జియా, నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాచా హరీష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్, ఉపాధ్యక్షులు మహేష్ సింగ్ సభ్యులు పాల్గొన్నారు.


టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా నూతన కమిటీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

## సబ్సిడీ వేరు శనగ విత్తనాల పంపిణీ

**అయిజ సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు శనివారం రైతు వేదిక లో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకంలో భాగంగా రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ అయిజ వారి ఆధ్వర్యంలో సబ్సిడీపై వేరు శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా అయిజ మండలం, ఇటిక్యాల మండలానికి చెందిన రైతులకు నాణ్యత కలిగిన సబ్సిడీ వేరు శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ఆధ్వర్యంలో100 సబ్సిడీ తో వేరుసెనగ విత్తనాలను రైతులకి అందిస్తున్న కంపెనీకి అభినందనలు తెలిపారు. ఈ విత్తనాలను రైతులు వినియోగించుకొని లబ్ధి పొందాలని అన్నారు. కార్య క్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వావిలాల రంగారెడ్డి, సింగల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, ఇటిక్యాల సింగల్ విండో చైర్మన్ యుగేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, మండల వ్యవసాయ అధికారి జనార్దన్, మండల వ్యవ సాయ అధికారి రవికుమార్, జిల్లా సాంకేతిక వ్యవసాయ అధికారి మహాలక్ష్మి, అయిజ ఎఫ్‌పిఓ చైర్మన్ టి సుధాకర్‌గౌడ్, అయిజ ఇటిక్యాల మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ,అయిజ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మాలనర్సింహులు,మాజీ కౌన్సిలర్లు చాకలి నర్సింహులు,తెలుగు ఆంజనేయులు, రైతులు, రైతు సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


సబ్సిడీ వేరుశనగ విత్తనాలు అందిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

# బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శనివారం రోజు ప్రజలకు బాల్య వివాహాలపైన సైబర్ నేరాల పైన ట్రాఫిక్ రూల్స్ పైన శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండని వారికి వివాహం చేయరాదని 18 సంవత్సరాల నిండిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఆమె అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఆ నెంబర్కు ఫోన్ చేసి బాల్యవివాహాలను నిర్మూలించాలని తెలిపారు. సైబర్ నేరాలపైన సరైన అవగాహన లేక చాలామంది సైబర్ మోసగాళ్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలియజేయడం జరిగింది. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మారుతున్న పరిజ్ఞానంతో అనేక యాపులు అందుబాటులోకి రావడంతో సరైన అవగాహన లేకుండా వాటిని ఉపయోగించరాదని వీటిని ఉపయోగించడం ద్వారా లాభాల కంటే ఎక్కువగా నష్టం జరుగుతుందని ఎస్ఐ హిమబిందు తెలియజేయడం జరిగింది. వ్యక్తిగత సమాచారాన్ని ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా నెంబర్, ఏటీఎం నెంబర్, ఓటిపిలను ఇతరులకు తెలియజేయరాదని తెలియజేయడం జరిగింది. అందరు కూడా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని, మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని, హెల్మెట్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను తమ దగ్గర ఉంచుకోవాలని తెలియజేయడం జరిగింది.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తా

**జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్‌గౌడ్**

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు27 ప్రభాతవార్త:** గౌడ కులస్తుల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యాంసుందర్ గౌడ్ అన్నారు. శనివారం తన నివాసంలో తెలంగాణ గౌడ కల్లు గీత సంఘం సమన్వయ కమిటి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన లక్ష్మి శ్యామ్ సుందర్‌గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయిలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ కల్లు గీత సంఘం సమన్వయ కమిటి జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి భరత్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల్లో రాబోయే తరంలో కూడా రాజకీయ పార్టీ లలో ఉన్నత పదవులు చేపట్టిన వారితో పాటు విద్యా, క్రీడారంగాల్లో ఉన్నత పదవులు పొందిన వారిని ఎంబిబియస్ మెడికల్ ర్యాంకులు సాధించిన వారిని ఐఐటి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గౌడ కుల స్తులను త్వరలో ఘనంగా సత్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమయ్య గౌడ్ కృష్ణయ్య గౌడ్, గుర్నాథ్ గౌడ్, విజయ్‌గౌడ్, శంకర్‌గౌడ్, కృష్ణగౌడ్, వెంకుగౌడ్, రవి గౌడ్, శేఖర్‌గౌడ్, బుగ్గప్పగౌడ్, దామోదర్‌గౌడ్, నరేష్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, అరవింద్ గౌడ్, ప్రకాష్ గౌడ్‌తో బాటు తదితరులు ఉన్నారు.


లక్ష్మి శ్యాంసుందర్ గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# సెలవు రోజుల్లో పాఠశాలలు కొనసాగించడం చట్ట విరుద్ధం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** నారాయణ పేటలో జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు చట్టానికి విరుద్ధంగా నిబంధనలకు పాటించ కుండా పాఠశాలలు కొనసాగించడానికి ఖండిస్తూ శనివారం అఖిలభారతి విద్యార్థి పరిషత్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలలను బందు చేయించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సెలవు రోజుల్లో కూడా పాఠశాలలు నడిపించడం చట్టానికి విరుద్ధంగా నిబంధనలు పాటించకపోవడం దారుణ మన్నారు. ప్రైవేటు యజమాన్యం పాఠశాలను కొనసాగిస్తుంటే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు ఎలాంటిఉత్సవాల్లో పాల్గొనకుండా మానసికంగా ఇబ్బందులకు గురవుతు న్నారు. తెరిచి ఉన్న పాఠశాలను బంధు చేయించడం జరిగింది అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న పాఠశాలలపై అధికారులు ఎందుకో చర్యలుతీసుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రైవేటు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరేష్, నగర కార్యదర్శి సతీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేష్, ఇంతియాజ్, చరణ్‌రెడ్డి, వివేకానంద, ఓంకార్, అరుణ్, అజయ్, సంతోష్, మురళీధర్, అనిల్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


పాఠశాలలను బంద్ చేయిస్తున్న ఎబివిపి నాయకులు

## 17వ వార్డులో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు27 ప్రభాతవార్త :** నారాయణ పేట మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ చొరవతో దుల్ పేట విధి చౌడేశ్వరి మందిర్, ఈశ్వర్ మందిర్ దగ్గర రెండు చోట్ల శనివారం స్పీడ్ బ్రేకర్‌లను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నందు నామాజీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగాయని అన్నారు. పరిస్థితిని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కు విన్నవించడంతో వెంటనే సహకరించి ఏర్పాటు చేయించారని అన్నారు. సహకరించిన అదనపు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉమాకాంత్, అర్జున్, చేతన్, కాంట్రాక్టర్ వడ్డే శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు27 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయమైన బతుకమ్మ పండుగ దేశానికే ఆదర్శమని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ అన్నారు. శనివారం సాయి హనుమాన్ కాలనీలోని ఆడపడుచులు తెలంగాణ గీతాలపై ఆటపాటలతో గౌరిమాత రూపొందించి రంగు రంగుల అడవి పువ్వులను అమర్చి బతుకమ్మను తయారుచేసి బొడ్డెమ్మలు,కోలాటల విన్యాసాలు చేస్తూ ఆనందోత్సవాలు మధ్య వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళలకు కుంకుమ, గాజులు, రవికెలు పంపిణి చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్యామల, అన్నపూర్ణ, బాలమణి, విజయలక్ష్మి,శ్రావణి, స్వాతి, మాధవి తేజస్విని, ప్రసన్న, రజిత, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న కబడ్డీ పోటీలు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 27 ప్రభాతవార:** రాష్ట్రస్థాయి 35వ సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్ పోటీల్లో నాగర్ కర్నూలు జిల్లా క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నట్లు పిడి రమేష్ తెలిపారు. శనివారం నిజామాబాద్ జిల్లా ముస్కాల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీలో ఖమ్మం జిల్లా పై నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ జట్టు విజయం సాధించినట్లు పిడి రమేష్ వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ పోటీలోవిజయం సాధించే వరకు ప్రయత్నించాలని నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శియాదయ్యగౌడ్‌లు క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందిస్తూ రాష్ట్రస్థాయిలోవిజయం సాధించాలనిఆశాభావంవ్యక్తం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**వెల్దండ, సెప్టెంబర్27 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన కనుక అలివేలకు మంజూరైన రూ.17,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం బాధితురాలికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో గుద్దటి లక్ష్మారెడ్డి, నెంట శ్రీను, వరికుప్పల ఆంజనేయులు,మాడ్గుల వెంకటయ్య,కాటికరాములు,కృష్ణయ్య, బాలయ్య, కృష్ణయ్య, బండి రాములు, ధన్వాంతరి, రవి, హరిలాల్‌నాయక్, తిరుపతినాయక్, రమేష్, సుధాకర్, కనుక శివధనుసు, వెంకటేష్, వినోద్, అజార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాభవనంలో ఉర్దూగర్ వద్దు : జేఏసీ సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు27 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రాల్లోని కళాభవన్ ఆవరణలో ఎటువంటి మతపరమైన నిర్మాణాలు చేపట్టొద్దని ఉర్దూగర్ నిలుపుదల చేయాలనే డిమాండ్‌తో గద్వాల పట్టణంలోని సరిత తిరుపతయ్య మాజీ జెడ్పి చైర్మన్ గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆయనకు వినతి పత్రం ఇచ్చి సమస్యను ఆయనకు వివరించడం జరిగింది. విషయంలో భవిష్యత్తులో దళిత ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చి అన్ని వర్గాల ప్రజలకు విద్య అందే విధంగా అంబేద్కర్, మహనీయులకు సంబంధించిన గ్రంథాలయం అంబేద్కర్ కళాభవన్ క్షేత్రంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించు కోవడానికి ఉపయోగపడేలా కళాభవనం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై నా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కమిటీ చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, అధ్యక్షులు పాతూరి రమేష్, కార్యదర్శి పడకంటి యాదగిరి, ప్రచార కార్యదర్శి చెన్నారం కిష్టప్ప, కార్యనిర్వాహణ కార్యదర్శి మాసన్నలు పాల్గొన్నారు.

## జిల్లాలో 13 జడ్పిటిసి, 13 ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు

**ఇటిక్యాల సెప్టెంబర్ 27, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతుండగా జిల్లాలో 13 జెడ్పిటిసి స్థానాలు. 13 ఎంపీపీ స్థానాలకు జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆధ్వర్యంలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. జిల్లాలో 13 జడ్పిటిసి స్థానాలు ఉండగా ఇందులో అల్లంపూర్‌ఎస్సీ జనరల్, ఉండవెల్లిఓసి మహిళ, మానవపాడు బీసీ జనరల్. రాజోలి బీసీ జనరల్, ఐజ ఎస్సీ జనరల్, వడ్డేపల్లి బీసీ మహిళ, ఇటిక్యాల ఎస్సీ మహిళ, ఎర్రవల్లి బీసీ జనరల్, గద్వాల ఓసి జనరల్, గట్టు ఓసి మహిళ, మల్దకల్ బీసీ మహిళ,ధరూర్ ఓసి మహిళ, కేటిదొడ్డి బీసీ మహిళకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అలాగే జిల్లాలోని 13 ఎంపీపీ స్థానాలు ఉండగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. అల్లంపూర్ ఎస్సీ జనరల్, ఉండవెల్లి జనరల్, మానవపాడు బీసీ జనరల్, రాజోలి బీసీ జనరల్, ఐజ ఎస్సీమహిళ, వడ్డేపల్లి జనరల్,ఇటిక్యాల ఎస్సీ జనరల్, ఎర్రవల్లి బీసీ మహిళ, గద్వాల జనరల్ మహిళ,గట్టు జనరల్, మల్దకల్ బీసీ మహిళ, ధరూరు జనరల్, కేటి దొడ్డి బీసీ జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.

# కన్నుల పండువగా శరన్నవరాత్రులు

▶▶ శరన్నవరాత్రులలో ప్రత్యేక పూజలందుకుంటోన్న దుర్గాదేవి

**భూత్పూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** శరన్నవరాత్రులలో దుర్గదేవి విభిన్న అవతార రూపాలలో దర్శనమిస్తూ భక్తులకు దర్శనమి స్తోంది. అమ్మలగన్న అమ్మ జగదాంబ ముగ్గురమ్మల మూలపుటమ్మ దుర్గమ్మ ప్రతీ ఏటా ఆశ్వీయుజ మాసం ఆరంభం రోజు నుంచి తొమ్మిదిరోజుల పాటు తొమ్మిది అవతారాలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ నవరాత్రులను దేవీనవరాత్రులని, శరన్నవ రాత్రులని, శారదా నవ రాత్రులని భక్తులు చెబుతారు. ఆరోరోజు శ్రీమహాదేవి లలితా త్రిపుర సుందరీదేవి, చండీ మాతగాను, ఏడోరోజు శ్రీసరస్వతీదేవి గాను, ఎనిమిదో రోజుశ్రీదుర్గాదేవిగాను, తొమ్మిదోరోజుశ్రీమహిషా సురమర్థిని, చివరి రోజున శ్రీరాజరాజేశ్వరీదేవిగాను వివిధ రూపాల లో దర్శన మిచ్చి భక్తులను తరింపజేయనున్నారు. భూత్పూర్‌మండలంలోని పలుగ్రామాలలో దుర్గా నవరాత్రుల వేడుకలుఘనంగా నిర్వహిస్తున్నారు. పోతులమడుగు గ్రామంలోతొలిసారిగా శివాలయ ప్రాంగణంలో దుర్గామాతను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అమిస్తాపూర్ పట్టణంలోని సాక్షిగణపతిఆలయంలో శ్రీజ్ఞానసరస్వతీ దేవిఆలయంలోప్రతీరోజునిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు.



## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన పర్వతాపూర్ మైసమ్మ దేవత

**నవాబుపేట, సెప్టెంబరు27 ప్రభాతవార్త:** కాకర్లపాడు, పర్వతాపూర్ మండల పరిధిలోని కాకర్లపాడు మైసమ్మ అమ్మవారు శనివారం అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ సిబ్బంది, చైర్మన్ జగన్మోహన్ రెడ్డి కార్యనిర్వహణాధికారి నర్సింలు, ఆలయ రికార్డ్ అసిస్టెంట్ గోపాల్, మల్లేష్, ధర్మకర్త మండలి సభ్యులు భక్తుల సమక్షంలో పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆలయ సిబ్బందితో పాటు కాకర్లపాడు ప్రజాప్రతినిధులు, నరేందర్, పాశం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాల వైపు మరో అడుగు

**మెదటి పేజీ తరువాయి భాగం..**

ఏర్పాటు చేశామని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించామని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి ఏటీసీలోనే రూ.42 కోట్లతో అత్యాధునిక పరికరాలు, లాబ్ సదుపాయాలు కల్పించినట్లు ఎమ్మెల్యే వివరించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నైపుణ్యాలను పెంచుకుని భవిష్యత్తు కెరీర్‌లోముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతకు కొత్త అవకాశాలను సృష్టించేందుకు ఏటీసీలను ప్రారంభించారు. విద్యార్థుల్లో సాంకేతికత పెంపొందించి, త్వరితగతిన ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ సెంటర్ల లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఏటీసీ ప్రారంభోత్స వ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్‌కుమార్ యాదవ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, సూర్యలత కాటన్ మిల్ కాటన్ మిల్ పీఏ రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు విజయకుమార్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీసీబీ నివేదిక చూసి అన్నంత పని చేస్తా

**మెదటి పేజీ తరువాయి భాగం..**

తగులబెడతానని అల్టిమేటం జారీ చేసిన విషయం కూడా అందరికీ తెలిసిందే. ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన నేపథ్యంలో అనిరుధ్‌రెడ్డి హెచ్చరించిన మేరకు పీసీబీ అధికారులు ఆదివారం హుటాహుటిన సెజ్‌కు వచ్చి అరబిందో ఫార్మాలో తనిఖీలు నిర్వహించడంతో పాటుగా కలుషిత జలాలను మళ్లించిన ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. శనివారం మీడియాకు పంపిన ప్రకటనలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ అంశంపై స్పందిస్తూ, తాను కోరిన విధంగా పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవడంలో భాగంగాతనిఖీలు చేసిన కారణంగాఆదివారం తాను అరబిందోను తగులబెడతానన్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నానని, తనిఖీల అనంతరం పీసీబీ అధికారులు ఇస్తామన్న నివేదిక కోసం ఎదురుచూస్తామని చెప్పారు. ఈ నివేదికను చూసిన తర్వాత అరబిందో విషయంగా ఏం చేయాలో నిర్ణయిస్తామని తెలిపారు. అరబిందో నుంచి కలుషిత జలాలను ముద్దిరెడ్డిపల్లి చెరువులోకిమల్లిస్తున్న మాట వాస్తవమని, దీని వల్ల రైతులు నష్టపోతున్నది కూడా నిజమేనని, అయితే ఈ వాస్తవాలు పీసీబీ అధికారుల నివేదికలో కనబడకపోతే తాను అన్నంత పని చేస్తానని మరోసారి హెచ్చరించారు. కాగా శనివారం అరబిందోలో తనిఖీలు నిర్వహించిన పీసీబీ అధికారుల్లోజాయింట్ చీఫ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, పీసీబీ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, పీసీబీ ఏఇ, జీఎం ఇండస్ట్రీస్ తదితర అధికారులు ఉన్నారు.

## జెడ్పీ రిజర్వేషన్లు ఖరారు

**మెదటి పేజీ తరువాయి భాగం..**

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించారు.

**నాలుగు జిల్లాల్లో మహిళలకే..:** జడ్పీ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ఎన్నికల సంఘం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జడ్పీ చైర్మన్ పదవులు బీసీ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. నారాయణపేట జడ్పీ చైర్మన్ పదవి జనరల్ మహిళలకు రిజర్వ్ కాగా. జోగులాంబ గద్వాల జిల్లా స్థానం మాత్రం ఎస్సీ జనరల్ కు కేటాయించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఏకంగా నాలుగు జడ్పీ చైర్మన్ పదవులు మహిళలకు రిజర్వు కావడం, ఒక స్థానం ఎస్సీ జనరల్ కు రిజర్వు కావడంతో పదవుల పై ఆశలు పెట్టుకున్న ముఖ్యమైన నాయకులు నిరాశకు గురవుతున్నారు. రిజర్వేషన్లపై కూడా మరోవైపు ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశమైంది

## వరద ఉధృతి..

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు27, ప్రభాతవార్త:** కృష్ణమ్మకు మరోసారి ఉగ్రరూపం దాల్చుతున్నది. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టుల గేట్లు ఎత్తడంతో దిగువకు వరద ఉధృతి కొనసాగుతున్నది. నేడు మరింత వరద పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. శ్రీశైలం, జూరాల, నాగర్జున సాగర్ డ్యాంలు నిండుకుండలను తలపిస్తున్నాయి. శనివారం సాయంత్రం 9గంటల సమాచారం మేరకు డ్యాం నీటిమట్టం 885అడుగులకు గాను 882.50అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215. 8070టీఎంసీలకు 202.0439టీఎంసీలకు చేరింది. జలాశయానికి జూరాల స్పిల్‌వే ద్వారా 5,03,100 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 71,136క్యూసెక్కులు, హంద్రీ నుంచి 3,750 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయంలోని ఎడమ, కుడి విద్యుదుత్పత్తి కేంద్రాలకు 64,695క్యూసెక్కులు విడుదల చేశారు. డ్యాం 10గేట్లు 20అడుగులు ఎత్తి 4,61, 560క్యూసెక్కుల వరద దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం నుంచి మొత్తంగా 5,77, 986క్యూసెక్కుల వరద నాగార్జున సాగర్‌కు విడుదల అవుతున్నది. జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంల గేట్లు ఎత్తివేశారు. దీంతో పాలమూరు వరప్రదాయిని జూరాలకు వరద క్రమంగా పెరుగుతున్నది. ప్రాజెక్టుకు 4,48,000ఇన్‌ఫ్లో నమోదు కాగా, 39గేట్లు ఎత్తి దిగువకు 5,03,100క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పవర్‌హౌజ్‌కు 25,676క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో4.139టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. మొత్తంగా అవుట్‌ఫ్లో 5,03,123 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది.



## మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరిశ్రమల శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, బిసి సంక్షేమ శాఖ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, లీగల్ మెట్రాలజీ, టిఎస్ రెడ్ కో, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు బతుకమ్మ పాటలకు లయబద్ధంగా బతుకమ్మ ఆడారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్**



జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్27 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రానున్న స్థానిక సంస్థల (గ్రామపంచాయతీ) 2025, వార్డు సభ్యుల, సర్పంచ్ ఎన్నికలు, రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆర్వోలు, ఏఆర్ ఓలకు స్టేజ్ 1, స్టేజ్ 2 ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలతో, అధికారుల నియామకంతో పాటు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సుల వినియోగం, ఏర్పాటు చేసిన శిక్షణ సమావేశంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల వినియోగంతోనే ఎన్నికలు జరగనున్నాయని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో అవసరమైన ఎన్నికల సామాగ్రి సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఎటువంటి సందేహాలు ఉన్న శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టం 2018 మరియు ఎన్నికల సంఘం హ్యాండ్‌బుక్‌లోని మార్గదర్శకాలను అనుసరించి జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని అధికారులు ఆదేశించారు. నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఆమోదం లేదా తిరస్కరణ వంటి దశలు అత్యంత కీలకమని, ఈ ప్రక్రియలో ఆర్వోలు ప్రత్యేక జాగ్రత్త వహించాల న్నారు. సొంత నిర్ణయాలుతీసుకోకుండా పూర్తిగా పారదర్శకంగా వ్యవహరించాలని, పొరపాట్లు జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి ఎన్నికల సంఘం జారీ చేసిన హ్యాండ్‌బుక్, నియమ నిబంధనలను కచ్చితంగా పాటించా లని, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలనికలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే 786 మంది ఉద్యోగస్తులకు శిక్షణ తరగతులను అందజేశారు. ఈ శిక్షణా తరగతుల్లో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈఓ, మాస్టర్ ట్రైనర్‌గోపాల్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ మానసిక ఆరోగ్య సర్వే విజయవంతం



ప్రజలకు అవగాహన కల్పిస్తూ బ్రోచర్లు అందజేస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు27ప్రభాతవార్త:** శ్రీరంగాపురం మండలంలో జాతీయ మానసిక సర్వే 2 (ఎన్ఎంహెచ్ఎస్2) విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సర్వేను ఎఐఐఎంఎస్ బీబీనగర్, నిమన్సు బెంగుళూరు ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్స్ డా. వామన్ కులకర్ణి, డా. సాయి కృష్ణ తిక్క మార్గదర్శకత్వంలో మెడికల్ ఆఫీసర్ డా. రాముడు పర్యవేక్షణలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో జరుగుతున్న ఈ భారీ అధ్యయనంలో 18 ఏళ్ల పైబడిన పెద్దలు 1317 ఏళ్ల కౌమార దశ వయస్కులలో మానసిక ఆరోగ్య సమస్యల ప్రాబల్యం, నమూనాలు, లక్షణాలను అంచనా వేయడం లక్ష్యంగా ఎంఎస్ఆర్ఎస్ పిపిఎస్ పద్ధతిలో బహుళ దశ స్థిరీకరించబడిన యాదృచ్ఛిక క్లస్టర్ నమూనాలు ఉపయోగిస్తున్నారు. జిల్లాల ఎంపికలో నీటి జిల్లాల ఎంపికలో నీతి అయోగ్ అయోగ్ పేదరిక సూచిక, పట్టణ గ్రామీణ కేటాయింపు గిరిజన ప్రాతినిధ్యానికి ప్రాధాన్యం కల్పించారు. శ్రీరంగాపూర్ సర్వేలో మానసిక ఒత్తిడి డిప్రెషన్ వృద్ధాప్య సమస్యలు మద్యపానం మహిళల ఆరోగ్యం పిల్లల పోషణ వంటి అంశాలపై దృష్టి సారించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ బ్రోచర్లు పంచడం ప్రాథమిక వైద్య సలహాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి ఆశ వర్కర్లు కె.జ్యోతి, కె.కల్పన, సహకారంతో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య బృందం సభ్యులు వినీత, తిరుపతి, మణికంఠ, రంజిత్ యాదవ్ సర్వేను విజయవంతంగా పూర్తి చేశారు. అదేవిధంగా ఆత్మహత్య నివారణ గివిజన మానసిక ఆరోగ్యం విపత్తుల ప్రభావాలు వాతావరణ మార్పు ప్రభావం పని ప్రదేశంలో మానసిక ఆరోగ్యం సంస్థాగత వ్యక్తుల మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై చర్చించారు. ఈ సర్వే ద్వారా భవిష్యత్తు జాతీయ మానసిక ఆరోగ్య విధానాల రూపకల్పనకు కీలక డేటా సేకరణ జరగనుంది. అలాగే మానసిక సమస్యల కోసం 14416 హెల్ప్ లైన్ ద్వారా తక్షణ సలహా అందించే అవకాశాన్ని ప్రజలకు తెలియజేశారు.



కోయిలసాగర్ డ్యామ్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

## అప్రమత్తంగా ఉండాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** జిల్లాలో రెండు రోజులుగా కురుస్తునన్న వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ నీటిమట్టం పరిశీలించారు. కోయిల్‌సాగర్ 5 గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. కోయిలసాగర్ డ్యామ్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేసినందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం చేయాలని సూచించారు. కౌకుంట్ల మండల కేంద్రంలో వాగు పరిశీలించారు. అల్లీపూర్ గ్రామము ఆత్మకూరు రోడ్ సిసీ కుంట మండలం పరివాహక ప్రాంతాలను చెరువులను అక్కడి తహసీల్దార్లతో కలిసి పరిశీలించారు. అలాగే స్థానిక ప్రజలను అప్రమత్తం చేయాలని ప్రమాదపు ప్రాంతాలకు వెళ్లకుండా హెచ్చరికలు చేయాలని అన్ని మండలాల అధికారులకు సూచనలు చేశారు.



## సమన్వయంతో పని చేయాలి

◆ **మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** న్యాయ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా కోర్టు డ్యూటీ అధికారులు సమన్వయం కలిగి పని చేయాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి అన్నారు. జిల్లా ఎస్పీ డి.జానకి శనివారం కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు లైజన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లో ఉన్నకేసులు త్వరగా తీర్పు వచ్చే విధంగా పటిష్టమైన ఫాలోఅప్ చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టులో హాజరు కావలసిన సాక్షులు, సాక్షాధారాల సమయానికి సమర్పణలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా చూసుకోవాలన్నారు. అలాగే ఐటీ సెల్ సిబ్బంది అందుబాటులో ఉన్న సాంకేతిక సౌకర్యాలను ఉపయోగించి కోర్టు సంబంధిత పత్రాలను సమయానికి సిద్ధం చేసి సమర్పించడంలో చురుకుగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిఆర్‌బి డిఎస్‌పి రమణారెడ్డి, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ మగ్దూమ్ అలీ, కోర్టు లైజన్ అధికారులు, కోర్ట్ డ్యూటీ అధికారులు ఐటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**దామరగిద్ద, సెప్టెంబరు27 ప్రభాతవార్త:** మండలం ఆశనపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంబాభవాని దేవాలయం పునరనిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా పూజ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్‌రెడ్డి, కుమారుడు యస్. అమృత్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబాత్రయ క్షేత్రంలో కాత్యాయనిగా దర్శనం

**ఊట్కూర్ సెప్టెంబర్ 27ప్రభాతవార్త:** ఊట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోవెలసిన అంబాత్రాయ క్షేత్రంలో మహా కాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి ఈ ముగ్గురమ్మలను దర్శనం చేసుకుంటే జన్మ సుకృతమవుతుందని క్షేత్రం వ్యవస్థా పకులు శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి అన్నారు, శనివారం దేవి శరన్నవరాత్రి పురస్కరించుకొని అరవరోజు క్యాతయని అమ్మ వారిగా భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు, అదేవిధంగా శతచండి హోమము, లక్ష గందార్చన, 108 దేవి అష్టోత్తర శతనామమంత్ర కళాశాలలతో అభిషేకాలు నిర్వహించారు. 108 రకాల హారతులు అద్భుతంగా ఉంటాయి, క్యాతయని అమ్మవారిని దేవాలయము చుట్టు ప్రదర్శించారు. అమ్మవారిని దర్శించు కోవడానికి తెలంగాణ చుట్టుపక్కల జిల్లాల నుండి ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాల నుండిభక్తులతో ఆలయం కిటకిటలాడు తుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.



అమ్మవారికి హారతి ఇస్తున్న అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి

## నేరాలను నియంత్రించడంలో నూతన పద్ధతులను అవలంబించాలి

**కృష్ణ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** ప్రజల మన్ననలు పొందేలా సేవలందించాలని నారాయణపేట డీఎస్పీ నలుపు లింగయ్య మండల పోలీస్ శాఖకు సూచించారు. శనివారం వార్షిక తనిఖీల భాగంగా మండల పోలీస్ స్టేషన్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎంఎస్ నవీద్ డిఎస్పీకి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లోని రికార్డులు, పెండింగ్ కేసులదర్యాప్తు, సిబ్బంది పనితీరు మొదలైన వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతయుతమైందని విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు ప్రజల మన్ననలు అందుకోవాలని, ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా మరింత కృషి చేయాలని ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. చట్ట ప్రకారం సమయానికి కేసుల పరిష్కారం ప్రజలకు మెరుగైన సేవలందించడంలో శాంతిభద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణలో నూతన పద్ధతులను అవలంబించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ తనిఖీలో మక్తల్ సీఐ రామ్ లాల్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు భూత్పూర్‌లో కుక్కలకు రాబీస్ ఇంజక్షన్

**-భూత్పూర్ పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్**

**భూత్పూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** రాబీస్ వ్యాధిని సాధ్యమైనంతవరకు నివారించేందుకు పెంపుడు కుక్కలతో పాటు వీధి కుక్కలకు ఆదివారం భూత్పూర్ మండల కేంద్రంలోని పశువైద్యశాలలో రాబీస్ ఇంజెక్షన్లు ఇస్తున్నామని మండల పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్ తెలిపారు. కుక్కలను పెంపుడు జంతువులుగా పెంచుకునే యజమానులు ఈ విషయాన్ని గమనించి కుక్కల నుంచి ఎలాంటి ప్రాణాపాయం లేకుండా రాబీస్ ఇంజెక్షన్లు(వ్యాక్సీన్లు)వేయించాలని డాక్టర్ మధుసూధన్ కోరారు.



వార్డ్ మెంబర్లకు లక్కీడ్రా పద్ధతిలో రిజర్వేషన్లను ఖరారు చేస్తున్న అధికారులు

## 274 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు

◆ **ఉమ్మడి మండలంలో 29 పంచాయతీలు** ◆ **274 వార్డులు**

**ఇటిక్యాల సెప్టెంబర్27, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతుండగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉమ్మడి మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో 274 వార్డులు ఉండగా జనాభా ప్రకారం వార్డులకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆధ్వర్యంలో లక్కి డ్రా పద్ధతిలో ఎంపీడీవోలు మహమ్మద్ అజాద్ మోహియుద్దీన్. అబ్దుల్ సయ్యద్‌ఖాన్‌లు రిజర్వేషన్లను కేటాయించారు. ఇటిక్యాల మండలంలో 14 పంచాయతీలలో 130 వార్డులకు గాను ఎస్సీ జనరల్17. ఎస్సీ మహిళలకు13, బీసీలకు 60, ఇందులో బీసీ జనరల్ 32, బీసీ మహిళలకు 28, అలాగే జనరల్40, పురుషులకు 22, మహిళలకు18, చొప్పున అందుకు జనరల్ 71, మహిళలకు59, చొప్పున మొత్తం130 వార్డులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అదేవిధంగా ఎర్రవల్లి మండలంలో 15గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో144 వార్డులు ఉన్నాయి. రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆధ్వర్యంలో లక్కీడ్రా పద్ధతిలో బీసీ. ఎస్సీ. జనరల్ మహిళలకు వారు లక్కీ డ్రా పద్ధతిలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఇందులోఎస్సీ జనరల్ 17, మహిళలకు 10, బీసీ జనరల్38, బీసీ మహిళలకు 29, జనరల్ 27, జనరల్ మహిళలకు 23చొప్పున వార్డ్ మెంబర్ల రిజర్వేషన్లను లక్కీ డ్రా పద్ధతిలో ఖరారు చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి, శాంతన్న, బిజెపి పార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, జగదీశ్ రెడ్డి, బిఎస్పి పార్టీ నుండి రాంబాబు, సిపిఐ పార్టీ నుండి ఆశన్న పాల్గొనగా సూపరిడెంట్ జయరాములు, సీనియర్ అసిస్టెంట్లు శ్రీధర్, నాగరాజు, జూనియర్ అసిస్టెంట్లు రాజవర్ధన్‌గౌడ్, భారతి, మండల ఈ పంచాయతీ ఆపరేటర్ భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు.

## 228 మందికి ఆరోగ్య పరీక్షలు



ఆస్పత్రిలో ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

**ఇటిక్యాల సెప్టెంబర్ 27, ప్రభాతవార్త;** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు డాక్టర్లు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప, ఎంసీఎచ్ డాక్టర్ ప్రసూన రాణి ఆరోగ్య పరీక్షల క్యాంపును పర్యవేక్షించారు .ఈ సందర్భంగా 228 మంది వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆయా విభాగాలకు చెందిన 9 మంది డాక్టర్ల బృందం ప్రజలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఒరామాంజనేయులు, ఆసుపత్రి హెల్త్ సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బురదమయంగా రోడ్డు

**ఫామ్‌హౌస్ వేస్టేజ్ వాటర్‌తో ప్రజలకు అవస్థలు**



రోడ్డుపై నీరు పారడంతో బురదమయంగా మారిన దృశ్యం

**నవాబుపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ఫామ్‌హౌస్ వేస్టేజ్ వాటర్ రోడ్డుపైకి వదలడంతో రోడ్డంతా బురదమయంగా ప్రజలకు అవస్థపడుతున్నారు. మండల పరిధిలోని తీగలపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఫామ్‌హౌస్ వేస్టేజ్ రోడ్డుపైకి వదలడంతో వాహనాలు దిగబడుతూ ప్రజలకు నడవడానికి వీలు లేకుండా రోడ్డు మొత్తం బురదమయంగా మారడం ఉదండాపూర్ తీగలపల్లి నుండి లాక మైసమ్మ గేటు వరకు వెళ్లే రైతులకు కూలీలకు వాహనదారులకు పాదచారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఫామ్‌హౌస్ వేస్టేజ్ వాటర్‌ని రోడ్డుపైకి వదలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తీగలపల్లి, అన్నపూర్ ప్రజాప్రతినిధులు నెత్తి గోపుల ఆశన్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి ఫామ్ హౌస్ వాటర్‌ని రోడ్డు పైకి వదలకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఇందిరమ్మ బిల్లులు ఇవ్వాలి

**ఊట్కూర్, సెప్టెంబరు27 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ ఆలస్యం కావడంతో, కొందరు లబ్ధిదారులు స్వయంగా అప్పులు చేసి ముందుగానే బెస్మెంట్, చెత్ లెవెల్ పూర్తి చేసి రేకులు వేసుకున్నారు. అలాంటి వారికి కూడా ఇందిరమ్మ బిల్లులు మంజూరు చేయాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా, గ్రామస్తులు కుర్మప్ప, ఓంకార్, సప్పటి నర్సిములు, కిష్టప్ప, తమ్మప్ప, చిన్న బాలకిష్టయ్య విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలు ప్రభుత్వంపై విశ్వాసంతో ముందుగా ఇళ్ల నిర్మాణం చేపట్టాయని, కానీ నిధులు అందక ఇళ్లు అసంపూర్తిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఇక ఇప్పటికే రేకులు వేసుకున్న ఇళ్లు కూల్చి మళ్లీ కట్టుకోవాలని చెప్పడం పేదలపై మరింత ఆర్థిక భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి, ముందుగా నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులను కూడా ఇందిరమ్మ పథకంలో చేర్చాలని, సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి బిల్లులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు.

## హమాలీలకు, స్వీపర్లకు ప్రోత్సాహక నగదు అందజేత

**గద్వాల టౌన్ సెప్టెంబర్27, ప్రభాతవార్త;** దసరా పండుగ పురస్కరించుకుని హమాలీలకు, స్వీపర్లకు బోనస్, కొత్త దుస్తులు, ప్రోత్సాహక నగదులను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అందజేశారు. శనివారం అదనపు కలెక్టర్ చాంబర్ నందు జిల్లా పౌరసరఫరాల శాఖఅధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దసరా పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని పౌర సరఫరాల సంస్థ ప్రతి ఏటా ఏం.ఎల్.ఎస్. పాయింట్స్‌లో హమాలీలు, స్వీపర్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి బోనస్, దుస్తులు అందజేస్తున్నదని అన్నారు. జిల్లాలోని 36 హమాలీలకు రూ. 7500/ ప్రోత్సాహక నగదు, స్వీట్ బాక్స్ బదులుగా రూ.900/ నగదు, రెండు జతల యూనిఫాం బట్టలు, పంపిణీ చేయడం జరిగిందన్నారు. నలుగురి స్వీపర్లకు కూడా ఇదే విధంగా ప్రోత్సాహకాలు అందించారు. ప్రతి స్వీపర్‌కు రెండు జతల యూనిఫాం బట్టలు, స్వీపర్లకు కూడా హమాలీలతో సమానంగా రూ. 7500/ ప్రోత్సాహక నగదు, స్వీట్ బాక్స్ బదులుగా రూ.900/ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, హమలిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జిగేల్ జిగేల్..**



జడ్చర్లలోని నల్లకుంట (మినీ ట్యాంక్ బండ్ ) వద్ద ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సొంత నిధులతో బతుకమ్మ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా లైటింగ్ ఏర్పాటు చేయడంతో విద్యుత్‌కాంతులీనుతున్న దృశ్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

**వాడ వాడల్లో ఉయ్యాలో..**



జడ్చర్ల మున్సిపాలిటీలో కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న దృశ్యం